## పేట బరిలో ఏడుగురు అభ్యర్థులు

నారాయణపేట, నవంబర్ 15: నారాయణపేట నియోజకవర్గానికి సంబంధించి అస్లెంబ్లీ ఎన్నికల్లో ఏడుగురు అభ్యర్థులు బరిలో ఉండనున్నారు. పేట నియోజకవర్గస్థానానికి మొత్తం 10 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈనెల 13వ తేదిన నామినేషన్ల పరిశీలనలో అధికారులు 3 నామినేషన్లను తిరస్కరించి ఏడుగురి నామినేషన్లను అమోదించారు. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ ఉండగా అభ్యర్థులెవ్వరూ ఉపసంహరించుకోలేదు. దీంతో ఏడుగురు అభ్యర్థులు పోటీలో ఉండనున్నారని అధికారులు తెలిపారు.

## ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

- ఎన్నికల అబ్జర్వర్ డీఐజీ ధ్రువ

మరికల్, నవంబర్ 15 : ఎన్నికలు ప్రశాంతగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఎన్నికల అబ్జర్వర్ డీఐజీ ధ్రువ అన్నారు. మండల కేంద్రంలోని ఊర్దూమీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంతో పాటు మక్తల్ నియోజకవర్గంలోని సమస్యాత్మక గ్రామం చిత్తనూరు పోలింగ్ కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల్లో ఎలాంటి గొడవలు సృష్టించవద్దని, ప్రశాంత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో మరికల్ ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, చిత్తనూర్ గ్రామస్తులు రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుల కేటాయింపు పూర్తి

- ఎన్నికల పరిశీలకుడు సంజయ్‌కుమార్ మిశ్రా

మహబూబ్‌నగర్, నవంబర్ 15 : ఎన్నికల నియమనిబంధనలను పాటిస్తూ అభ్యర్థులకు గుర్తులను కేటాయించినట్లు జిల్లా ఎన్నికల పరిశీలకుడు సంజయ్ కుమార్ మిశ్రా అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో 15 మంది అభ్యర్థుల గుర్తుల కేటాయింపు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఎన్నికల నియమాలను పాటిస్తూ పార్టీ అభ్యర్థులను మినహాహించి స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులను కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు తేజశ్వి, పోలీస్ పరిశీలకురాలు ఇళక్కియా కరునాగరన్, రిటర్నింగ్ అధికారి అనిల్‌కుమార్, ఏఆర్వో, తహసీల్దార్ నాగార్జున, తదితరులు ఉన్నారు.

### ఓట్ల లెక్కింపు కేంద్రాల పరిశీలన

జిల్లా కేంద్రం సమీపంలోని జేపీఎన్‌సీ కళాశాలలో ఎన్నికల పరిశీలకుడు సంజయ్‌కుమార్ మిశ్రా మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోకవర్గాల ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్‌తో కలిసి బుధవారం పరిశీలించారు.

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై..

- 240 మంది బీఆర్ఎస్‌లో చేరిక
- బ్రహ్మరథం పడుతున్న జనం
- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, నవంబర్ 15: బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. నారాయణపేట మండలం కొల్లంపల్లికి చెందిన 30 మంది, బోయిన్ పల్లి గ్రామానికి చెందిన 40 మంది కాంగ్రెస్ పార్టీ యువకులు, భైరంకొండ కు చెందిన 50 మంది గొల్ల కురుమ సంఘం నాయకులు, మరికల్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ వైస్ ఎం పీపీ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ సౌభాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో 30 మంది మహిళలు, దామరగిద్ద మండలం ఉడ్మల్‌గిద్దకు చెందిన 40 మంది, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలు ప్రతిచోట బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఇతర పార్టీల మాటలు నమ్మి ప్రజలు మోసపోరాదన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే మరింతగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన దామరగిద్ద మండలం ఉడ్మల్‌గిద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు



బీఆర్ఎస్‌లో చేరిన కోయిలకొండ మండల కాంగ్రెస్ కార్యకర్తలతో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

### కాంగ్రెస్ హామీలను నమ్మరు

కోయిలకొండ, నవంబర్ 15: కాంగ్రెస్ పార్టీ నీటి బుడగ హామీలను రైతులు నమ్మె పరిస్థితిలో లేరని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వీరన్నతండా, తొక్కుడుబండతండా, రామునాయక్‌తండా, ఇబ్రహీంనగర్, కోయిలకొండ గ్రామాలకు చెందిన 150 మంది కాంగ్రెస్ నాయకులు బుధవారం శేరివెంకటాపూర్‌లో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయాన్ని పండుగ చేశామని, ఏడాదికి మూడు పంటలు పండుతూ రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలన వస్తే కరెంట్ కష్టాలు తప్పవన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి చేరిన రైతులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇస్తునందులకే పంటలు పండుతున్నాయని వానకాలం పంట చేతికి అందిందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ అంజనేయులు, సర్పంచ్ రాము, నారాయణగౌడ్, జగన్‌గౌడ్, లక్కిగౌడ్, నాగేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి

- ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి

దామరగిద్ద, నవంబర్ 15: మండలంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతి రెడ్డి అన్నారు. బుధవారం ఆమె దామరగిద్ద మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ సారథ్యంలో ఎమ్మె ల్యే ఎస్.ఆర్‌రెడ్డి చేసిన అభివృది, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కారుగుర్తుకు ఓటేసి మరోసారి భారీ మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి ఎస్.రాజేం దర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మజీ ఎంపీపీ ఆర్.సువర్ణమ్మ, బీఆర్ఎస్ మహిళా విభాగం సభ్యురాలు ఉమాకేవీఎన్, మాజీ జెడ్పీటీసీలు వెంకటమ్మభీమయ్యగౌడ్, శ్రీదేవిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



దామరగిద్దలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి

### బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నారాయణపేట రూరల్, నవంబర్ 15: పేట మండలంలోని ఊటకుంట తండా, పిల్లిగుండ్లతండా, శేర్నపల్లి, కోటకొండ, సింగారం, బండగొండ, అంత్వార్, అప్పక్‌పల్లి, బొమ్మన్‌పాడ్, అప్పిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటిటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను వివరించి కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జాజాపూర్‌లో పేట బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి దేవరి మల్లప్ప ఇంటిటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు హన్మంతు, గుండప్ప, వెంకట్‌నాయక్, కిష్టప్ప, రాజేశ్‌గౌడ్ , విశ్వనాథ్, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

### మరికల్‌లో..

మరికల్, నవంబర్ 15: మండలంలోని వెంకటపూర్ గ్రామంలో మండల సివిల్ సప్లయ్ విజిలెన్స్ మండల కోఆర్డినేటర్ రాజేందర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే నాలుగు వందలకే గ్యాస్ సిలిండర్ ఇస్తుందని దీంతో మహిళలకు కట్టెల పొయ్యి కష్టలు తీర నున్నాయన్నారు. అందుకే కారుగుర్తుకు ఓటేసీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని కోరారు. అలాగే మం డల కేంద్రంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ ఇంటింటి ప్రచారం చేప ట్టారు. మండలంలోని వివిధ గ్రామాల్లో స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి కారుగుర్తుకు ఓటేసి ఎస్.ఆర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవికుమార్, ఎంపీటీసీలు గోపా ల్, సూజాత, సర్పంచ్ కస్పే గోవర్ధన్, బీఆర్ఎస్ నాయకులు తిరుపతయ్య, రామస్వామి, బసంత్, గొల్ల రాజేశ్, కొండారెడ్డి, ఎల్.రాములు, కృష్ణారెడ్డి, హన్మిరెడ్డి, కృష్ణయ్య, నర్సింహులు, సుధాకర్‌గౌడ్, పుల్లయ్యగౌడ్, భాస్కరాచారి, కస్పే సతీశ్‌కుమార్, చంద్రశేఖర్, హచ్‌శ్రీనివాసులు, కస్పే లక్ష్మయ్య, కస్పే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### ధన్వాడలో..

ధన్వాడ, నవంబర్ 15: మండల కేంద్రంతో పాటు మండలంలోని యంనోనిపల్లి , కిష్టాపూర్, మూలల తండాల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి ఎస్.ఆర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యాక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొండారెడ్డి, పటేల్ నర్సింహులు, శివారెడ్డి, సచిన్, సునిల్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గండి బాలరాజనర్సింహులు, ఎర్రరాములు, మాసిరెడ్డి, శ్రీనివాసులు, చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

### కోయిలకొండలో..


కోయిలకొండ, నవంబర్ 15 : మండల కేంద్రంలో బుధవారం నారాయణపేట బీఆర్ఎస్ సమన్వయకర్త ఎస్. రవీందర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లిమాటలు నమ్మవద్దని, సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి కృషితో మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీ.కృష్ణయ్య, కోఅప్షన్ ఖాజ, నాయకులు విద్యాసాగర్, రవి, భీంరెడ్డి, సయ్యద్ శమీం, నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, నా రాయణగౌడ్, రాజు, మోహీన్, శ్యాం,చోటు, కుర్మయ్య, నర్సిములు, రాఘవేందర్, నందు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే 'పట్నం'కు మద్దతుగా..

మద్దూర్ (కొత్తపల్లి), నవంబర్ 15: మండలంలోని తిమ్మారెడ్డిపల్లి, మన్నాపూర్, దోరెపల్లి, దామగ్నాపూర్, చింతాల్‌దిన్నే, దుప్పడిగట్టు తదితర గ్రామాల్లో బుధవారం కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కోయిలకొండలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ధన్వాడ మండలంలో..



మద్దూరు మండలంలో..